# సీతమ్మ ప్రయాణం

## వెంపటి ఉమామహేశ్వరం

అది ఆగస్టు నెలలో ఒక రాత్రి. చెవులు హోరెత్తేలా గాలి వీస్తోంది. వర్షంవచ్చి తీరుతుందని వురుములు, మెరుపులు తెలియ జేస్తున్నాయి. అటువంటి వాతావరణంలో సింహాచలం యిల్లు పొలంలోవుంది. సింహాచలం తాడు పేనుతున్నాడు. అతని భార్య సీతమ్మ వంటచేసి, మనమరాలి చిరిగిన గౌను కుట్టటం ప్రారంభించింది. వాళ్ళిద్దరికీ కళ్ళజోళ్ళు లేవు. ఆ యింట్లో ఒక చిన్న దీపంబుడ్డి కిరసనాయిలుది వుంది. అందు వల్ల వెలుతురుకూడా అంతంతమాత్రంగానే వుంది. ఆ ఇల్లు చిన్నది. అందులో గదులు లేవు. రెండు మంచాలు. చాపలు, తాళ్ళు, మువ్వలు, గంటలు, నార కాక వ్యవసాయానికి కావలసిన పనిముట్లున్నాయి. ఆ ఇల్లు చూడగానే ఎవరికైనా అనిపిస్తుంది. దీదరికం ఆ యింటిని వదలని అతిధి అని. సీతమ్మకు దగ్గర దగ్గరగా ఏభై అయిదు ఏళ్ళుంటాయి. ఆమె పొడుగ్గా వుంటుంది. జీవితంలో ఆమె అనుభవం అంతా ఆమె ముఖం చూస్తే తెలుస్తుంది. పాత బట్టలు కుట్టుకున్న వాటిలో దైన్యంగా వుంది. అయినప్పటికీ ఆమె కళ్ళలో కాంతి వుంది. ఉన్నట్టుండి కుట్టటం ఆపి సింహాచలం వంక చూస్తూ "పది రోజులు నువ్వే వంట చేసుకోవాలి. నేను విజయనగరం వెడుతున్నాను" అంది. అరవై సంవత్సరాలు పైబడిన అతను ఒక్కసారి ముఖమెత్తి ఆశ్చర్యంగా చూశాడు. ఆ ఆశ్చర్యం కొద్దిసేపే వుంది. వెంటనే బిగ్గరగా నవ్వి "నిజంగానా?" అన్నాడు.

"వెళ్ళేటపుడు నీకే తెలుస్తుందిగా" అంది. "రేపేనా వెళ్ళేది?" తిరిగి అడిగాడు.

"కాదు శనివారం" అంది. ఆమె గొంతులో ఒక నిశ్చయం వుంది. అప్పటికి గాని ఆమె ప్రయాణం ఖాయమని సింహాచలం నమ్మలేదు. యిటువంటి సమయాలలో అన్నిటికంటె ముఖ్యమయినది డబ్బు.

"అంత డబ్బు ఎలా వస్తుంది. ఎవడైనా చస్తూ చస్తూ నోట్లకట్టలు యిచ్చిపోయాడా?" అన్నాడు.

"నాకు డబ్బెక్కడినుంచి వచ్చిందో నీకనవసరం. నువ్వు మాత్రం యివ్వక్కర లేదులే" అంది సీతమ్మ

"నువ్వేం ఎక్కరించక్కర్లేదు నాదగ్గర డబ్బుల్లేవని," అని అందరి ముసలివాళ్ళ లాగానే సింహాచలం మండిపడ్డాడు. తిరిగి అతనే "రాత్రింబగళ్ళు కష్టపడుతూనే వున్నాను. ఈ బతుకులిలాగడచిపోటానికి" అన్నాడు.

"పాపం నేనేమి చేయలా" అంది వ్యంగ్యంగా

"నువ్వేమీ చేయలేదని నేనన్నానా?"

"అన్నావు."

"అనలేదు."

"దానర్థం అదే"

"చాల్లే వూరుకో" అరిచాడు. "ప్రతి దానికి పెడర్థాలు తీస్తావు - నువ్వేమీ చేయలేదని నేనన్నానా."

"అనలేదని తెలుసులే. "కష్టపడు తున్నాను" అంటే నేను కాదనేగా. యింటి



**పుట్టినింటి మీద మమకారం పెట్టుకొన్న సీతమ్మలాంటివాళ్ళ ప్రయాణం ఎటు మలుపు తిరుగుతుంది ?**

పనులతోపాటు నీతో పొలం పనులుకూడా చేశాను. చేస్తూనే వున్నాను యిప్పటికీ. ఒక్కరోజుకూడా విశ్రాంతి తీసుకోలేదు. ఎప్పుడన్నా ఖాళీగా కూర్చున్నానా ? ముప్పై సంవత్సరాలయింది కాపరానికొచ్చి నీకు తెలియదూ" - యిక్కడ కొద్దిగ ఆగింది; మావాళ్ళని చూడాలనిపించింది. అందుకే వెడుతున్నాను."

మాటా పలుకూ లేకుండా సింహాచలం ఆమె వంకే చూస్తున్నాడు. తిరిగి ఆమె మాట్లాడసాగింది. "యిన్నేళ్ళుగా ప్రతి సంవత్సరం అనుకుంటూ వుంటాను ఈ ఏడు పోదాం, ఈ ఏడు పోదాం అని." యిప్పుడామె సింహాచలంతో మాట్లాడడం లేదు. తనలో తనే - మా తమ్ముడు, అన్న, చెల్లెళ్ళు అంతా అక్కడే వున్నారు. నేనే యింత దూరంగా యింత కాలం ఎవ్వరినీ చూడకుండా వుంటున్నాను. "ఆగింది. తిరిగి ఆ యింట్లో నిశ్శబ్దంఅలుముకుంది. అప్పటి వరకూ వినిపించని గాలిహోరు తిరిగి వినిపించసాగింది. తిరిగి సింహాచలం డబ్బు సమస్య దగ్గర కొచ్చాడు "అంత డబ్బెలా వస్తుంది. వున్న డబ్బు పొలానికి సరిపోయింది. కిందటేడు చేసిన అప్పు తీర్చాను. యిత్తనాలు కొన్నాను. పిల్లదానికి బట్టలు కొన్నానా? యింక నా దగ్గరే మున్నాయి. నలభై ఏభై దాకా దారి ఖర్చులే వుంటాయి. పై ఖర్చులకి యింకో పాతికైనా కావాలి."

"డబ్బు డబ్బు అంటూ తెల్లవార్లూ మేలుకోక-నేను తెస్తానులే డబ్బు" అంది.

అతని కేమనాలో తెలియలేదు. మాటల్లో దీన్ని గెలవటం కష్టం అనుకున్నాడు. ఒక మూల చాపమీద ముడుచుకు పడుకున్న మనమరాలు రామికి పాత దుప్పటి కప్పి వచ్చింది. తిరిగి సింహాచలమే అన్నాడు "నువ్వు వెళ్ళటం నా కిష్టమే కాని నా దగ్గర డబ్బుల్లేనపుడు నిన్నెలా పంపను."

"నువ్వేం పంపించక్కర్లా. మనం యిక్కడికొచ్చినప్పటినుంచి నేను సంపాదించినది వుంది. దాంతో వెళ్ళిరాగలను."

"నీ దగ్గరెంతుందో నాకు తెల్సులే. మొదట్లో నాకు మాత్రం మావాళ్ళని చూడాలని, వెనక్కి వెళ్ళాలని వుండేది. అందువల్ల ఏం వుపయోగంలేదు. ప్రయాణాలకి బోలెడు ఖర్చు. ఇద్దరం కలసి వచ్చాం యిక్కడికి. కష్టపడ్డాం. వెనక్కి పోవాలన్న వూహే పోయింది నాలో."

ఆ మాటలకి సీతమ్మ కొంచెం చలించింది. అయినా వదలదలుచుకోలేదు.

"నాలాగ నువ్వూ దాచుకునుంటే వెళ్ళి వచ్చేవాడివి." అతనికి నమ్మకం కుదరలేదు. అతను చిన్నతనంలో నేర్చుకున్నవి రోజూ పడుకోబోయేముందు పాడుకునే పాటలు పాడసాగాడు. అలా పాడుతూ అతని భార్య ప్రయాణం అతని బాధలు అన్నీ మరచిపోయాడు.


చివరకు పడుకోబోయే ముందు మళ్ళీ అనుకున్నాడు. "అంత డబ్బు దీనికెక్కడిది?"

మరునాడు పొద్దున్నే సీతమ్మ మామూలుగా లేచి పనులు చేసుకోసాగింది. సింహాచలం కూడా తన పనులు చేయసాగాడు. వాతావరణం బాగా చలిగావుంది. విపరీతంగా గాలి వీస్తోంది. అటువంటి వాతావరణంలో ఒక్క పంచెతో పైన బనీను చొక్కా వంటివి లేకుండా సింహాచలం పని చేసుకుంటున్నాడు. వయసు పైబడినా, అనేక సాధకబాధకాలెదురైనా విచారించటం అతని కలవాటులేదు. సాయంత్రం మేకలకి రావికొమ్మలు కొట్టుకు రావటానికి వెళ్ళాడు.

రాత్రికి చలి పెరిగింది. తిరిగి సింహాచలం తన ఆలోచనలలోకి జారుకున్నాడు. తన భార్య ప్రయాణం తప్పదు. వచ్చే సంవ




## "సంక్రాంతి ముగ్గులు"



—డి. శారద, జగిత్యాల

—జోస్యము వసుధ విద్యాసాగర్, హైదరాబాద్



త్వరం యింత కంటె డబ్బు కూడబెట్టి గల నన్న నమ్మకం తనకు లేదు. నేను పంప గలిగే వరకు అది ఆగదు. సరే వెళ్ళనీ-రామి, నేను వుండగలం అనుకున్నాడు. తగిన దుప్పట్లు, బట్టలు లేని కారణంగా చలిని భరించలేకపోతున్నాడు.

అదే సమయానికి గిన్నెలు కడుగుతూ సీతమ్మ ఆలోచిస్తోంది రేపటి తన ప్రయాణం గురించి. రామి పక్కన నుంచుంటే ఆమె కళ్ళలోకి నీరు వచ్చింది.

"అమ్మమ్మా వూరెడుతున్నావా? తాత చెప్పాడు" అంది రామి.

"వెళ్ళద్దమ్మమ్మా - అసలెందుకు వూరెళ్ళటం" తిరిగి అంది.

మనమరాలిని దగ్గరకు తీసుకుని "నేను బాగా చిన్నపుడు అమ్మనీ, నాన్ననీ, అన్నా తమ్ముళ్ళని, చెల్లెళ్ళని వదలివచ్చాను తాతతో. డబ్బుల్లేనివాళ్ళం అవటంవల్ల యిన్నాళ్ళూ వెళ్ళలేకపోయాను వాళ్ళని చూడటానికి. యిప్పుడు అమ్మా నాన్నా లేరు. తతిమ్మావాళ్ళనయినా చూద్దామని యిప్పుడు వెడుతున్నాను." అలా అంటుంటే ఆమె కళ్ళ వెంట నీరు కారసాగింది. సింహాచలం అటు వస్తున్న చప్పుడుకి కళ్ళు తుడుచుకుని తిరిగి పనిలో పడింది. వంటకు తెచ్చిన పుల్లల కట్టని ఒక పక్కగా పడేసి నెమ్మదిగా చుట్ట వెలిగించుకున్నాడు. పొయ్యి దగ్గర, మిగిలిన వేడిమీద కొంకర్లు పోయిన వేళ్ళను కాచుకున్నాడు. జీవితం అతని శరీరంమీద చెరగని గీతలను నిలిపింది. వయసు పెరిగినా చాలా బలంగా వుంటాడు. అన్ని కాలాలను తట్టుకోగలశక్తి అతని శరీరానికుంది.

"వర్షం లేదు కనుక రేపు బండిమీద రైలు స్టేషన్‌కి వెళ్ళచ్చు. రామి, నేను అక్కడిదాకా వస్తాం" అన్నాడు చివరికి. తిరిగి నువ్వు లేకపోతే మేం ఉండగలమంటావా? ఆమె వింటున్నట్టు కనపడలా-కాని వింటోంది. అతను ఆమెతో మాట్లాడుతున్నట్టు లేదు కాని మాట్లాడుతూనే వున్నాడు. చివరకి లేచి నీకు టికెట్ తెచ్చాయిదుగో మిగిలిన డబ్బు సరిపోతుందనుకుంటాను" అన్నాడు.

అంతవరకూ ఏమీ మాట్లాడక కూర్చున్న సీతమ్మ ఏడవసాగింది చేతులలో మొహం పెట్టుకుని. ఆమె నేంచేయాలో తెలియలా. సింహాచలం ఆశ్చర్యపోయాడు. తన భార్య ఏడవటం అతను చూడలేదు యింతవరకు. నెమ్మదిగా దగ్గరకెళ్ళి తల మీద చేయివేసి "ఎందుకేడవటం. ఏం చేశాని ప్పుడు. నువ్వెళ్ళిరావటాని కెంతవుతుందో లెక్కేసి



బ్రహ్మానందరెడ్డి-ఇందిరా కాంగ్రెసు క్షీరసాగరమథనం

మేకలని రెండిటి నమ్మాను గోపాలం బాబుకి." సీతమ్మ లేచి పాతబట్టల మూట లోంచి ఏదో తెచ్చి అక్కడ పెట్టింది. "నీ డబ్బులేం అక్కర్లేదు. నా దగ్గర సరి పడా డబ్బులున్నాయి" అంది.

ఆ మూట విప్పి సింహాచలం "అమ్మో యింత డబ్బే" అన్నాడు. తిరిగి "ఎక్క ణ్ణించి తవ్వుకొచ్చావే యింత" అన్నాడు. అందులో కాగితాలు తక్కువ. నాణా లెక్కువ వున్నాయి.

"కోడిగుడ్లు, పిడకలు, పాలు అమ్మి నవి" అంది. "ఖర్చయిపోయిం దను కున్నా. వాటిలో నేదా వావా? వెయ్యి రూపాయ లుంటాయా"? అన్నాడు.

"లేదు నాలుగు వందల పైనుంది" అంది. తిరిగి "ఈ డబ్బుతో మూడుసార్లు వెళ్ళిరావచ్చు" అంది.

సరిగా వెళ్ళి రాగలనంటావా?

"ఓ! ఎందుకెళ్ళలేను."

"సరే యిదుగో టికెట్."

"నీ టికెట్ నా కొద్దు."

"తీసుకోవా?"

"తీసుకోను."

"సరే, డబ్బులెట్టికొన్నా-అంతా నష్టమే"

"తిరిగిచ్చేయరామా?"

"తీసుకోరు."

"తీసుకోకపోతే .... సరే తీసుకుంటాలే నీ టికెట్టే."

ప్రొద్దున్నే బండిలో స్టేషనుకి బయలు దేరారు. వర్షం లేకపోయినా, గాలి తగ్గినా బాగా చలిగా వుంది. మాట్లాడటానికి ఏం లేనట్లుగా కూర్చున్నారు. రామి జల్లలో కూర్చుంది. చివరికి సీతమ్మే యింట్లో పదార్థాల గురించి, వంట గురించి చెప్పింది.

స్టేషన్ రాగానే దిగి సీతమ్మ రామితో యిలా అంది." ఎవరింటికి వెళ్ళకు. అల్లరి చేయద్దు పిల్లలతో కలసి." సింహాచలం వేపు తిరిగి "జాగ్రత్త" అంది పిల్లను చూపిస్తూ. రైలులోకి ఎక్కి "వెళ్ళొస్తాను" అంది. "జాగ్రత్త" అన్నాడు సింహాచలం.

ఆవేళ వర్షం బాగా కురుస్తోంది. సుబ్బులు గుమ్మంలో నుంచుని బయటకు చూస్తోంది. కాస్త పొడుగ్గావుండి వూగుతూ ఆ వర్షంలో రావటం చూసింది. ఆమె వయసు మళ్ళి నట్లు కనిపించినా చాల సామానుతో నెమ్మ దిగ వెడుతోంది. దగ్గరలోకి రాంగానే సుబ్బులు 'సీతమ్మా' అని అరిచింది. ఆ కేక విని సీతమ్మ సుబ్బులు యింటి వైపు వచ్చింది. "తడిసి పోయావు లోపలికి రా" అంది.

"యిప్పుడు కాదు. యింటికి పోవాలి-మీ బావాయి ఏం అవస్థపడుతున్నాడో" అంది.

"కొద్దిసేపు కూర్చో ఈ వర్షంలో తడిసి ఏం వెడతావు."

"లేదు వెళ్ళాలి యింట్లో ఎలా వున్నారో, ఏం చేస్తున్నారో."

"ఇన్ని సామాన్లు తీసుకుని ఏం వెడ తావు. నేనుకూడా రానా?.

"వద్దు కొన్ని యిక్కడ వదిలి వెడ తాను. రేపు ఆయనొస్తాడు" తిరిగి "మర్చి పోయాను యివిగో జామకాయలు యివి తీసుకో చాల బాగుంటాయి. వెడతాను అంటూ బయటికి వెళ్ళింది ఆ వర్షంలో. అలాగే అతి కష్టంమీద జారుతున్నా ఆయా సంతో యింటికి చేరింది. ఆమె యింటికి వచ్చేసరికి సింహాచలం యింట్లో లేదు. సీతమ్మని చూడగానే రామి సంతోషంతో ఆమె దగ్గరకు పరుగెత్తికెళ్ళింది. సామా నులు క్రింద పెట్టి రామినెత్తుకుంది. ఆమె కళ్ళ వెంట నీరు వచ్చింది. "నువ్వెళ్ళిం దగ్గరనుంచి ఏం బాగా లేదు అమ్మమ్మా" అంది రామి. దాన్ని కిందకి దించి యిల్లు చూసింది. యిల్లంతా మట్టి, పొయ్యిచుట్టూ నానా చీదరగా వుంది; గిన్నెలన్నీ చిందర వందరగా పడివున్నాయి.

సింహాచలం యింటికి వచ్చేసరికి యిల్లంతా శుభ్రంగా వుంది. సీతమ్మమాత్రం మట్టికొట్టుకొని వుంది.

"ఏమేవ్ ఎప్పుడొచ్చావ్" అన్నాడు ఆనందంగా.

"గంటయింది. స్నానం అయిందా? వంటయింది" అంది అంతకంటె ఏమీ లేదన్నట్టు మాట్లాడటానికి.

ఆమె ప్రయాణం ఒక నిజం. దీనికోసం ఆమె ముప్ఫై సంవత్సరాలు ఎదురు చూసింది. యిప్పటికి తీరింది. తిరిగి తన బాధ్యతను స్వీకరించింది ఎప్పటికీ మరువ నన్నట్లు. ★